# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

03.01.2026 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 181 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు



- నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి


రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియపై అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరు నాటికి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని.. ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు. దీనివల్ల స్థానిక సంస్థల్లో ప్రజా పాలన మరింత పటిష్టం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2

## డీజీపీ ఎదుట బర్సే దేవా లొంగుబాటు

- శివధర్ రెడ్డి ముందు మావోయిస్టు ముఖ్య నేత సరెండర్
- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



.. వివరాలు 2లో



# మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు

### మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరీవాహకంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డీపీఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సీ రేవంత్ వివరణ

**హైదరాబాద్, జనవరి 2:** మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామన్నారు. నిజాం ఎంతో ముందు చూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జలవనరులను కలుషితం చేశారు. కబ్జాలతో

మిగతా 2 లో



2

## యూరియా కొరతపై వాయిదా తీర్మానం

తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు



## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టికెట్లు

.. వివరాలు 2లో



## పుతిన్ ఇంటిపై డ్రోన్ దాడుల నిజమే

అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది.


.. వివరాలు 2లో

## కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే




- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. 3



వివరాలు 3వ పేజీలో

## కేంద్రం కొత్త అడుగు

- తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం
- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

## స్కూలు బస్సు బోల్తా..

40మంది విద్యార్థులకు గాయాలు



2



3

## మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై శ్రీధర్ బాబు

## అన్వేష్ కోసం ముమ్మర దర్యాప్తు

ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసుల లేఖ

యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు సమర్పించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసులు లేఖ రాశారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి సమాధానం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు.



వివరాలు 2వ పేజీలో

## చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది

పాక్‌కు జైశంకర్ కౌంటర్

భారత్-పాక్ వివాదంలో అమెరికా-చైనా జోక్యం అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్‌కు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పే స్థాయి ఎవరికి లేదని పరోక్షంగా హెచ్చరించారు.



4



# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

## నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 2:** ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టికెట్లు




**హైదరాబాద్, జనవరి 2:** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# స్కూలు బస్సు బోల్తా..

## 40మంది విద్యార్థులకు గాయాలు



**ఖమ్మం, జనవరి 2:** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణెశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

# మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి

ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీపరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతినది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు



మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# యూరియా కొరతపై వాయిదా తీర్మానం



## తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ■ చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు

**హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. యూరియా కొరతపై చర్చ జరపాలంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇలా చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతీ అంశంపై జవాబు చెబుతామని తెలిపారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయని... ముఖ్యమైన అంశాలపై చర్చించాల్సి ఉందన్నారు. సభకు సహకరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ కోరారు. సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అంతకుముందు అసెంబ్లీ మెంబర్స్ ఎంట్రీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. యూరియా కొరతపై చర్చించాలంటూ ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

## గన్ పార్క్ వద్ద ధర్నా.. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు

## సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా

## స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం

**హైదరాబాద్, జనవరి 2:** శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ



నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# డీజీపీ ఎదుట బర్సే దేవా లొంగుబాటు

**హైదరాబాద్, జనవరి 2:** మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది

# అన్వేష్ కోసం ముమ్మర దర్యాప్తు

## ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసుల లేఖ

**హైదరాబాద్, జనవరి 2:** యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు సమర్పించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసులు లేఖ రాశారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి సమాధానం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. కాగా.. ఇటీవల హిందూ దేవతలపై అన్వేష్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. విదేశాల్లో ఉంటూ దేవీదేవతలపై అన్వేష్ వివాదాస్పద కామెంట్స్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అన్వేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాంటూ డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ వ్యాఖ్యలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో అన్వేష్‌పై సినీనటి, బీజేపీ నేత కరాటే కళ్యాణి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిపై బీఎన్ఎస్ సెక్షన్లు 352, 79, 299, ఐటీ చట్టంలోని 67 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా కూడా అన్వేష్‌పై వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. అన్వేష్‌ను వెంటనే భారత్‌కు రప్పించాలని... అరెస్ట్ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. హీరోయిన్ల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్స్‌ను నిరసిస్తూ అన్వేష్ ఓ వీడియో చేశారు. అంతా బానే ఉంది. కానీ ఆ వీడియోలోనే హిందువులు దేవతగా కొలిచే సీతమ్మ వారితో పాటు ద్రౌపదిపై అన్వేష్ జుగుప్సకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో హిందూ సంఘాలతో పాటు నెటిజన్లు కూడా ఆ వీడియోపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

# కేంద్రం కొత్త అడుగు




- తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం
- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

**న్యూఢిల్లీ, జనవరి 2:** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరఫున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది. ఈ కమిటీని నోట్ఫై చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జనవరి 2:** జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

### పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి


### అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్



**హైదరాబాద్, జనవరి 2:** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. మూసీ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### టీటీడీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**హైదరాబాద్, జనవరి 2:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ. 35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం. 30ని. నుంచి 11 గం. 30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ. 35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే



- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు


**హైదరాబాద్, జనవరి 2:** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్‌రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టార్గెట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

### జీహెచ్‌ఎంసీలో మెరుగైన సేవలను అందిస్తాం

### పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లుపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని



**హైదరాబాద్, జనవరి 2:** మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్‌ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముమ్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్‌ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు. మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.

# టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**హైదరాబాద్, జనవరి 2:** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొత్తపేటలోని మృతుల కుమార్తెకు సైతం ఈ సమాచారం అందించారు.





## సంపాదకీయం

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం!

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి.. ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం. తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకర రంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగ డం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంత ర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మ–రోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య–వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.




# పుతిన్ ఇంటిపై డ్రోన్ దాడుల నిజమే

**అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా**

**ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు**

**మాస్కో, జనవరి 2:** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్త్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్త్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరాడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్త్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.



# ఈవీఎంలపై దుమారం వేళ.. కర్ణాటకలో ఊహించని షాక్

**ఈవీఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం ● రాహుల్ తరచూ విమర్శలపై బీజేపీ ఫైర్**




**బెంగళూరు, జనవరి 2:** ఈవీఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఈవీఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.



# శ్రీశైలంలో చిరుత సంచారం

**ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు సీసీ కెమెరాల్లో గుర్తింపు**

**శ్రీశైలం, జనవరి 2:** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకులషెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది

**పాక్‌కు జైశంకర్ కౌంటర్**



**తమిళనాడు, జనవరి 2 :** భారత్–పాక్ వివాదంలో అమెరికా–చైనా జోక్యం అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్‌కు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పే స్థాయి ఎవరికి లేదని పరోక్షంగా హెచ్చరించారు. పాకిస్థాన్ లాంటి చెడ్డ పొరుగుదేశంతో భారత్ సరిహద్దు పంచుకోవాల్సి రావడం నిజంగా బాధాకరమన్నారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇండియా ఎయిర్‌ఫోర్స్ కెపాసిటీ ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. పాక్ టెర్రరిస్టులను వారి సొంత దేశంలో భారత్ మట్టి కరిపించింది. అంతే కాకుండా ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమేనని దాయాది దేశాన్ని హెచ్చరించింది. ఆ తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కాల్పులు విరమణ జరిగింది. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు తలనొప్పిగా మారింది. ఈ యుద్ధం తాను చెబితేనే ఆగిందని, పన్నులు పెంచుతానని హెచ్చరించడంతో ఇరు దేశాలు యుద్ధాన్ని ఆపాయని క్రెడిట్ కొట్టే ప్రయత్నం చేశారు. భారత్ ఈ విషయంపై ఎన్నిసార్లు వివరణ ఇచ్చినా ట్రంప్ తన తీరు మార్చుకోవడం లేదు. ఇది చాలదన్నట్లు ఇటీవల డ్రాగన్ కంట్రీ సైతం ఇదే తంతు ఎత్తుకుంది. ఇండియా పాక్ యుద్ధాన్ని తామే నివారించామని ఇటీవల ఆదేశ విదేశాంగ శాఖ మంత్రి ప్రగల్భాలు పలికారు. ఈ సందర్భంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. " భారత్‌కు ఏంచేయాలో, ఏం చేయకూడదో చెప్పే హక్కు ఎవరికీ లేదు తమ దేశాన్ని ఎలా రక్షించుకోవాలో ఇండియాకు చాలా క్లియర్‌గా తెలుసు" అంటూ పరోక్షంగా ఈ రెండు దేశాలకు కౌంటరిచ్చారు. అనంతరం పాకిస్థాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ " ప్రతిఒక్కరికీ చుట్టుప్రక్కల వారు ఉంటారు. అలాగే భారత్‌కు ఉన్నారు. అయితే వారు చెడ్డ వారు. మన సరిహద్దుకు పశ్చిమ దిక్కునున్న దేశం దిక్కు చూస్తే వారు తరచుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉంటారు. మన ప్రజలను టెర్రరిజం నుంచి కాపాడుకోవాల్సిన హక్కు దేశానికి ఉంది. ప్రస్తుతం అదే చేస్తున్నాం" అని జైశంకర్ అన్నారు. అదేవిధంగా ఆయన సిందూనది జలాల ఒప్పందం అంశంపై మాట్లాడుతూ. "చాలా సంవత్సరాల క్రితం సిందూనది జలాల ఒప్పందం చేసుకున్నాము. కానీ దశాబ్ధాలుగా మనకు సత్సంబంధాలు లేవు. మంచి సంబంధాలు లేనప్పుడు దాని ఫలితాలు అదే విధంగా ఉంటాయి. దయచేసి మీరు మాకు నీరు ఇవ్వండి మేము మాత్రం ఉగ్రవాదులని మీ దేశానికి పంపుతాము అంటే ఏలా కుదురుతుంది" అని జైశంకర్ ప్రశ్నించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది టూరిస్టులు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 100కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

- దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్
- మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం

**తిరువనంతపురం, జనవరి 2:** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.



# 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్న కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాది లోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు.ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9వేల పరుగుల మైలు రాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో




అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50ం రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.

## అర్జున్ అచ్చం తండ్రిలాగే చేస్తాడు

### యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!




టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. “అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి” అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు.అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. “అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం” అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు.అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. “అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు” అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో ‘టెండూల్కర్’ శకాన్ని పునరావృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

# కొత్త జెర్సీలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ స్వాగ్

ముంబై ఇండియన్స్ అంటేనే ఒక బ్రాండ్. ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. వచ్చే వారం (జనవరి 9) నుంచి ప్రారంభం కానున్న డబ్ల్యూపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ తమ సరికొత్త జెర్సీని విడుదల చేసింది. ఈసారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల శక్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌ను రూపొందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఈ కొత్త డ్రెస్‌లో మైదానంలోకి అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు వికెట్ పల్స్ అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను నిలబెట్టుకుంది. జట్టులో అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ నాట్ సీవర్-




బ్రంట్ (రూ. 3.50 కోట్లు) నిలవగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ (రూ. 3 కోట్లు) రెండో స్థానంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ. 2.50 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. వీరితో పాటు సౌతాఫ్రికా స్పీడ్ గన్ షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్ వంటి కీలక ఆటగాళ్లతో ముంబై టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ అత్యంత విజయవంతమైన జట్టు. 2023లో జరిగిన మొదటి ఎడిషన్‌లోనే ఛాంపియన్‌గా నిలిచిన ముంబై, గత ఏడాది (2025) జరిగిన మూడో ఎడిషన్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు జరిగిన మూడు సీజన్లలో రెండుసార్లు కప్పు కొట్టిన ఏకైక జట్టు ముంబై మాత్రమే. ఇప్పుడు 2026 సీజన్‌లో కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ సాధించాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ జనవరి 9న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ టోర్నమెంట్ మొత్తం రెండు వేదికల్లో (నవీ ముంబై, వడోదర) జరగనుంది. ఫిబ్రవరి 5న వడోదర వేదికగా గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నారు. హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని ఈ జట్టు తన హోమ్ గ్రౌండ్‌లో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించాలని భావిస్తోంది.

# ఆగస్టు, సెప్టెంబర్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటన

### ధృవీకరించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు

బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌తో నూ ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు.. భారత పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆగస్టు సెప్టెంబర్‌లో ఈ పర్యటన ఉంటుందని తెలిపింది. వాస్తవానికి గతేడాదే భారత్.. బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ ఆ దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ సిరీస్‌ను బీసీబీ వాయిదా వేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ కూలిన తర్వాత బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దాంతో గతేడాది ఆగస్టులో జరగాల్సిన భారత్, బంగ్లాదేశ్ సిరీస్‌లు వాయిదా పడ్డాయి.తాజా షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టు 28న బంగ్లాదేశ్ చేరుకుంటుంది. ఈ పర్యటనలో బంగ్లాదేశ్‌తో భారత్ మూడు వన్డేలతో పాటు మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బీసీబీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో మూడు వన్డేలు, సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20 సిరీస్ జరగనుంది. భారత పర్యటనతో పాటు పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లతో ద్వైపాక్షిక సిరీస్‌ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది.‘ఈ షెడ్యూల్ బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రికెట్ గొప్ప సీజన్‌ను పునరుద్దరించనుంది. ఇది దేశ అభిమానులకు స్థానికంగా అంతర్జాతీయ క్రికెట్‌ను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మ్యాచ్ వేదికల వివరాలను త్వరలో ప్రకటిస్తాం.’అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో పేర్కొంది. అయితే భారత బంగ్లా పర్యటన కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌పై భారత పౌరులు ఆగ్రహంగా ఉన్నారు.

## బంగ్లాదేశ్ ఆటగాళ్ల నిషేధంపై ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదు

### మీడియాకు వెల్లడించిన బీసీసీఐ అధికారి

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడుల నేపథ్యంలో ఆ దేశ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడనివ్వొద్దంటూ కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇటీవల మధ్యప్రదేశ్?కు చెందిన సాధువులు సైతం హెచ్చరికలు చేశారు. బంగ్లా ప్లేయర్లను ఐపీఎల్‌లో అనుమతిస్తే, పిచ్‌లు ధ్వంసం చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ దీనిపై స్పందించింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిషేధం విధించడంపై తమకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని బీసీసీఐ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, అందుకే దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించారు. కాగా, ఈసారి ఐపీఎల్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన ప్లేయర్ ముస్తాఫిజుర్ ఒక్కడే ఆడే ఛాన్స్ ఉంది. ఇటీవల ముగిసిన మినీ వేలంలో ముస్తాఫిజుర్?ను కోల్?కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ రూ. 9.2 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది.

# ఆసీస్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు మ్యాచే తన చివరిదని 39 ఏళ్ల ఖవాజా వెల్లడించాడు. 2011లో ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఎంపికైన ఖవాజా తన కెరీర్‌లో 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20ల్లో మొత్తం 8001 పరుగులు చేశాడు. టెస్టుల్లో 16 శతకాలు చేశాడు. ఇదిలా ఉండగా ఈ నెల 4న సిడ్నీ వేదికగా చివరి టెస్టు ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ ఖవాజా క్రికెట్ కెరీర్‌లో తాను ఎదుర్కొన్న జాతి వివక్ష గురించి వివరించాడు. తాను నల్లజాతి క్రికెటర్?నని, ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడలేనని చాలా మంది అన్నారని ఖవాజా తెలిపాడు. కానీ తాను దాన్ని సాధించి చూపించానని, అది తనకెంతో ఆనందాన్ని తెచ్చిపెట్టిందన్నాడు. అందుకు తనకు చాలా గర్వంగా కూడా ఉందని పేర్కొన్నాడు. మరోవైపు జట్టులోని కొంతమంది సభ్యులు, మీడియా వారు తనతో వివక్షపూరితంగా వ్యవహరించేవారని ఉస్మాన్ ఖవాజా చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లు గాయపడితే వారిని అయ్యో పాపం అనేవారని, వారి పట్ల సానుభూతి చూపించేవారని ఉస్మాన్ తెలిపాడు. కానీ తన విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండేదనన్నాడు. తాను గాయపడితే తనదే తప్పన్నట్లుగా భావించేవారని పేర్కొన్నాడు. అంతేకాదు తనకు వెన్నునొప్పి వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పాడు. అయితే ఈ విషయాల్లో తాను ఎక్కువ బాధను అనుభవించానని ఉస్మాన్ ఖవాజా తెలిపాడు. ఇతర క్రికెటర్లు తప్ప తాగి గాయపడినా వారిని ఒక్క మాట కూడా అనేవారు కాదని, అదే తన విషయంలో వేరే విధంగా ప్రవర్తించేవారని అన్నారు. మరోవైపు క్రికెట్?పై తనకున్న అంకితభావం, నిబద్ధతను శంకించారని, తన సన్నద్ధతను ప్రశ్నించారని ఉస్మాన్? వాపోయాడు. తాను ఎప్పుడూ కొంచెం భిన్నంగానే ఉన్నానని, ఇప్పటివరకు కూడా అలాగే ఉన్నానని ఖవాజా అన్నాడు. అదే విధంగా తాను కలర్ ఫుల్ క్రికెటర్‌నని చెప్పాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు తనకు గర్వకారణం, ఆనందదాయకమని చెప్పాడు. క్రికెట్ వెలుపలి సమస్యల గురించి మాట్లాడటం తనను బహిర్గతం చేస్తుందని చెప్పాడు.పాకిస్థాన్‌లో జన్మించిన ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించిన మొదటి ముస్లిం క్రికెటర్‌గా నిలిచాడు. క్రమంగా జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారాడు. అలా అతని క్రికెట్ కెరీర్ చాలా అరుదుగా సరళంగా సాగింది. మొదట కెరీర్ ప్రారంభంలో జట్టుకు ఎంపిక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత మెల్లమెల్లగా ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్నాడు. 2023లో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత జట్టులో భాగమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో, స్టీవ్? స్మిత్ జట్టుకు దూరమై మళ్లీ వచ్చాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో 82 పరుగులు చేశాడు. అంతేకాదు 2025లో అతడు 18 ఇన్నింగ్స్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఆ సంవత్సరం ప్రారంభంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఉస్మాన్ ఖవాజా 232 పరుగులు చేశాడు.



ఇదిలా ఉండగా ఖవాజా తన కెరీర్‌లో ఇప్పటివరకు 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. మొత్తంగా 8,001 అంతర్జాతీయ పరుగులు చేశాడు. అంతకుముందు, ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా యాషెస్ సిరీస్‌లో భాగంగా త్వరలో జరగనున్న అయిదో టెస్ట్ మ్యాచ్ తర్వాత రిటైరవుతాడని ఆసీస్ మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ అన్నాడు.




## ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ

టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాలో ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, సచిన్ ఖేడ్కర్, మురళీ మోహన్, కేకే మేనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలాహి మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు.






## టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి

అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.



## 4న మన శంకరవరప్రసాద్ ట్రైలర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



## సంయుక్త మీనన్ ..ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | శనివారం 03 జనవరి 2026

# స్వాములకు సర్పంచ్ అన్నదానం



**నేటి సాక్షి, చిలుకూరు :** చిలుకూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఏడు శనివారల దీక్ష చేపట్టిన స్వాములకు మధ్యాహ్నం బిక్షలో భాగంగా చిలుకూరు సర్పంచ్ దంపతులు కొల్లు పుల్లమ్మ నాగయ్య స్వాములకు అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. .వెంకటేశ్వర స్వామిమాల ధరించిన స్వాములు దంపతులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదలు అందించారు. కార్యక్రమంలో గుడి అర్చకులు అనంత కృష్ణమాచార్యులు స్వాములు గుండు వెంకటేశ్వర్లు,శేఖర్, బిక్షం, గోవర్ధన్, వినోద్ స్వాములు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలకు మరమ్మత్తులు

**కనుమనూరు గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్**



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కనుమనూరు గ్రామంలో పలు వార్డులలో గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్ ఆధ్వర్యం లో శుక్రవారం నాడు డ్రైనేజీలా మరమత్తు పనులు చేపట్టారు. గ్రామంలో పలు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో జెసిపిల ద్వారా మరమ్మత్తులను చేపట్టడం జరిగింది. మురుగు నీటిని చెరువులోకి పోయేటట్లు పనులు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి కుమార్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు రాములు,మల్లేష్, రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నేటి సాక్షి తిరుపతి:** నూతన సంవత్సరం సందరరేగా శుక్రవారం అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష, తిరుపతి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి జగదీష్ని ఆర్ఎం కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా స్టార్ కృష మాట్లాడుతూ ఆర్.ఎం.జగదీష్ నీతి, నిజాయితీ,నిబద్ధతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన అధికారి అని, తాము ఆయన నుండి ఎంతో సూర్తి పొందుతున్నామని కొనియాడారు.సమీప భవిష్యత్తులో మరెంతో ఉన్నత స్థాయి పదవులు అలంకరించాలని స్టార్ కృష ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టార్ కృషతో పాటు అంబేద్కర్ బహుజన సంఘం నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు, రాజశేఖర్, కన్నాక్షి కుమార్, జయంత్ బాబు, మునిశేఖర్, జగన్నాథం తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలలోని రెండో వార్డులో నివసిస్తున్న కురువ గద్దె గూడెం పద్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం నాడు మృతి చెందదడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది, మృతి చెందిన కుటుంబ సభ్యులకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరన్న, మరికల్ గ్రామ అధ్యక్షులు హరీష్ కుమార్, బొంత మొగులయ్య ఎల్ రాములు, నాగరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

# ప్రజల మనోవేదనను చూసైనా ప్రభుత్వం స్పందించాలి

- జిల్లా కేంద్రంగా రాయచోటిని యధాతథంగా కొనసాగించాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు..
- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి






**నేటి సాక్షి, అన్నమయ్య :** రాయచోటి జిల్లా కేంద్రం మార్పుపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర మనోవేదనను దృష్టిలో పెట్టుకునైనా ప్రభుత్వం స్పందించాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని, వారి ప్రయోజనాల పరిరక్షణ కోసం గత రెండు రోజులుగా సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి 30 పేజీల డ్రాఫ్ట్ ను తయారు చేసి రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలనే ఉద్దేశంతో హైకోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు వేసినట్టు శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఈ అంశంపై రాబోయే బుధవారం లోపు వాదనలు జరిగే అవకాశముందని తెలిపారు. రాయచోటి ప్రాంతానికి ప్రభుత్వం చేసిన అన్యాయంపై న్యాయస్థానాలు న్యాయం చేస్తాయనే పూర్తి నమ్మకం తమకుందన్నారు. జిల్లా కేంద్రం మార్పు విషయంలో రాయచోటి ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఎక్కడా సేకరించలేదని, నోటిఫికేషన్‌లో కూడా వారి ప్రస్తావన లేకపోవడం గమనార్హమన్నారు. నిరయం తీసుకునే ప్రక్రియలో విధి విధానాలను పూర్తిగా విస్మరించడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాయచోటి ప్రాంతానికి అన్యాయం చేసే విధంగా ప్రభుత్వం హడావిడిగా ప్రజా వ్యతిరేక నిరయం తీసుకున్నందున, న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం జరుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాయచోటి ప్రాంతానికి జరుగుతున్న ఈ ఘోర అన్యాయంపై న్యాయ పోరాటం తప్పనిసరిగా విజయవంత మవుతుందని, ప్రజల తరఫున మాతో కలిసి వచ్చే వారందరితో ఏకమై చివరి వరకు పోరాడుతామని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయ బృందం



**నేటి సాక్షి తిరుపతి :** కమ్మ కండ్రిగ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సునీతకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం దుశ్శాలువ కప్పి,పండ్లు, పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సునీత మాట్లాడుతూ పదవ తరగతి వందరోజుల యాక్షన్ ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేసి మన పాఠశాలను ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులకు ఆకాంక్షించారు. అదేవిధంగా మిగతా తరగతి విద్యార్థిని, విద్యార్థులపై చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చాలని ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు అనంతరం ప్రేయర్ సమయంలో ప్రధానోపాధ్యారాలుతో కలిసి ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎల్టిఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉ మామహేశ్వర్,విశ్వనాథం హిమబిందు,ఐ.వెంకటరామయ్య, బ్రహ్మం, కృషార్జున రెడ్డి, దిలీప్ కుమార్, కోటేశ్వర బాబు, శ్రీరాములు, శాంతి, భార్గవి, మునిరాజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాకు రేషన్ షాపును ఇప్పించండి




**నేటి సాక్షి తిరుపతి :** తిరుపతి నగరంలోని అశోక్ నగర్‌లో దివంగతురాలు మునెమ్మకు చెందిన షాప్ నెంబర్ 43 రేషన్ షాపును ఆమె బదిలీ చేయాలని బీ హేమంత్ కుమార్ అధికారులను కోరారు, తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఇంతకాలం అనారోగ్యంతో బాధపడుతున్న మునెమ్మను సంరక్షకుడుగా చూస్తూ ఆమె అంత్యక్రియలు కూడా నా స్వహస్తాలతో పూర్తి చేశానని మునెమ్మ వారసుడుగా మనవడిగా రేషన్ షాపుకు నామినీ గా మునెమ్మ స్వీకరించిందని ప్రస్తుతం ఆ షాపును వేరే అగ్రకులాలకు చెందిన వారికి ప్రభుత్వం కేటాయించిందని ఆయన వాపోయారు. నేను డిగ్రీ వరకు చదువుకున్న నిరుద్యోగిని అలాగే నా భార్య అయిన కామేశ్వరి కూడా ఇంటర్ వరకు చదువుకున్నది మేము నిరుపేద ఎస్టి కులమునకు చెందిన వారము మా అవ్వగారైన మునెమ్మ చనిపోయిన అనంతరం అధికారులతో ఆ షాపును నా పేరున బదిలీ చేయాలని అది సమర్పించుకున్నారని అయితే అధికారులు నా దరఖాస్తులు స్వీకరించి లేదని ఆయన ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమ ధ్యేయమని నిరుద్యోగులకు భాస్కర్తగా నిలుస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నానని ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సదరు రేషన్ షాపును నాకు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ విలేకరుల సమావేశంలో హేమంత్ కుమార్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నవీన్ గౌడ్



**నేటి సాక్షి 03 పాములపాడు :** కర్నూలు లోని బైరెడ్డి. రాజశేఖరరెడ్డి నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు, పండ్లు, ఇచ్చి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా పూల మాలలతో శాలువాతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి లింగాల నవీన్ గౌడ్ సన్మానించడమైనది. రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వం తో సుఖసంతోషాలతో అందరూ కలిసి మెలసి ఉండాలని మా లీడర్ మాజీ ఎమ్మెల్యే. బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డికి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని నవీన గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి. మాట్లాడుతూ ఈ నూతన 2026 వ సంవత్సరం అందరి కుటుంబాలలో సంతోషం నింపాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం కర్నూలు బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో 2026 వ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల, పాణ్యం, శ్రీశైలం, నందికొట్కూరు, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో గజ మాలలు, అందమైన పూల బొక్కేలు, వివిధ రకాల పండ్లతో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో పయనించాలని, సీఎం చంద్రబాబుతో రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని, ఈ ఏడాది అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కండి

- మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు.....



**నేటి సాక్షి, నారాయణపేట:** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త అన్నదం కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వారి నివాసంలో జరిగిన మక్తల్ మున్సిపల్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం హాయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల్లో చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళ్లాలని వారు సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వము గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మక్తల్ మున్సిపాలిటీని తీసుకొచ్చిన చరిత్ర కూడా బిఆర్ఎస్ పార్టీదాని ఆయన తెలిపారు ఆయా వార్డుల్లో నీ ప్రజలను చైతన్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 మరియు6 గ్యారెంటీలవాగ్దానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యంగా రైతులకు మహిళలకు యువతకు విద్యార్థులకుచేసిన మోసాలను ఓటర్ల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపైన ఉందనితెలిపారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజల దృష్టికి క్షుణంగా వివరించాల్సిన అవసరం ఉ ందని ఆయన తెలిపారు. అయ్యా వార్డుల్లో ఉన్నటువంటి ఓటర్ల జాబితాలను క్షుణంగా పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు పార్టీ ఆదేశాల అనుగుణంగానే ప్రతి కార్యకర్త నడుచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు ఆయా వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోగి బ్రదర్స్ ను కస్టడీకి కోర్టు అనుమతి



నేటి సాక్షి, అన్నమయ్య:విజయవాడ జైలులో జోగి బ్రదర్స్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్ అరెస్టు కాగా మూడు రోజుల కస్టడీకి తంబళ్లపల్లె న్యాయస్థానం అనుమతించింది. నేటి నుంచి మూడు రోజులపాటు జోగి రమేష్, జోగి రాములను అధికారులు విచారించనున్నారు. అయితే నకిలీ మద్యం కేసులో జనార్ధన్ రావు, జగన్మోహన్ రావు సోదరులకు జోగి బ్రదర్స్ అండగా ఉన్నారని ఆరోపణలున్నాయి. అంతేకాకుండా వారి అక్రమాలకు జోగి బ్రదర్స్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారిపై ఆరోపణలను మోపారు. అందుకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలను సేకరించిన ఎక్సైజ్ అధికారులు గతేడాది నవంబరులోనూ జోగి బ్రదర్స్ ను విచారించారు. మరిన్ని ఆధారాలను సేకరించేందుకు మరోమారు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జోగి రమేష్, జోగి రాములను అధికారులు విచారించనున్నారు. అయితే నకిలీ మద్యం కేసులో జనార్ధన్ రావు, జగన్మోహన్ రావు సోదరులకు జోగి బ్రదర్స్ అండగా ఉన్నారని ఆరోపణలున్నాయి. అంతేకాకుండా వారి అక్రమాలకు జోగి బ్రదర్స్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారిపై ఆరోపణలను మోపారు. అందుకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలను సేకరించిన ఎక్సైజ్ అధికారులు గతేడాది నవంబరులోనూ జోగి బ్రదర్స్ ను విచారించారు. మరిన్ని ఆధారాలను సేకరించేందుకు మరోమారు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. మూడు

- **రిమాండ్ ను ఈనెల 16 వరకు పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ..**

రోజుల పాటు ఇద్దరిని సిట్ విచారించనుంది. గతంలో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేసులో జోగి బ్రదర్స్‌ను సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రెండో సారి వారిద్దరినీ కస్టడీలోకి తీసుకుని ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ఈ కేసులో జోగి బ్రదర్స్ రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

### రిమాండ్ పొడిగింపు..

మద్యం కుంభకోణం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ పొగించింది. శుక్రవారంతో రిమాండ్ ముగియడంతో నిందితులను విజయవాడ జిల్లా జైలు నుంచి కోర్టుకు తరలించారు పోలీసులు. ఈ క్రమంలో వారి రిమాండ్‌ను ఈనెల 16 వరకు పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తిరిగి వారిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు..

# తండ్రీ బాటలో సేవా






- **అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతున్న లింగాల నవీన్ గౌడ్**

నేటి సాక్షి 03 లింగాల పాములపాడు : పాములపాడు మండలం లింగాల గ్రామంలోని టైలర్. వెంకటేశ్వర్లు గౌడ్ ఒక సామాన్య కుటుంబం కానీ ఈయన మనకు దేవుడు ఇచ్చిన వాటిలో ఒకరికి సహాయం చేయాలి అనే దృపథం తో అడుగులు ముందుకు వేస్తుంటారు.ఈయన ఒకప్పుడు లింగాల గ్రామంలోని స్కూల్‌లో చైర్మన్‌గా విధులు నిర్వహించేవారు అప్పటిలో స్కూల్ కి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తన సొంత నిధులతో స్కూల్ అభివృద్ధి పనులలో చేయూత అందించడమైనది. కొన్ని సందరాల్లో ఈయన తోడ్పాటు కూడా చాలా పనులలో సేవా చేశారు అప్పట్లో టైలర్. వెంకటేశ్వర్లు గౌడ్ సిపీయం పార్టీ లో శాఖ కార్యదర్శి గా కూడా గత 15 సంవత్సరాలు గా కూడా పార్టీ కి కృషి చేయడమైనది.రాజకీయంగాను వ్యక్తి గతం గాను ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం జరిగింది.అని ఈయన కుమారుడు లింగాల నవీన్ కుమారు గౌడ్ తెలుపడమైనది. తండ్రీ టైలర్. వెంకటేశ్వర్లు గౌడ్, కుమారుడు లింగాల నవీన కుమార్ గౌడ్ కూడా ఆయన తండ్రీ బాటలోనే ముందుకు సాగుతున్నారు. ఒకరికి సహాయం చేయాలని చాల ఆనందం తో మనము ఉన్నది కూడా ఎక్కడైనా కానీ వయసు లో చిన్నవాడైన నవీన్ గౌడ్ ఆలోచనలు సేవా, ఒకరికి సహాయం చేయాలి అనే కోణంలో ఆలోచన ఉన్న వ్యక్తి.. లింగాల గ్రామంలోని ఏదైనా కబడ్డీ పోటీలు, కానీ, క్రికెట్ కానీ, బాల్ బాట్మెంటన్ కానీ ఏ విధమైన ఆటల పోటీలు పెట్టిన కానీ ఊరిలో తన వంతుగా ఉన్నదంట్లో కొంత బహుమతులు ప్రధానం చేయడం నవీన్ గౌడ్ కి చాల ఇష్టంగా ఎంచుకున్నాడు.. అంతేకాకుండా పండుగలు జరిగినప్పుడు వినాయక చవితికి చందాలు వసూలు చేసి విగ్రహాలు ఇప్పించడం అయితేనేమి, బోజనాలు పెట్టడం కాని మరియు శివరాత్రి కి మరియు ఉగాది పండుగ సందరరేగా కన్నడ భక్తులు, శ్రీశైలం వెళ్తూ కాలి నడక వస్తున్న భక్తుల వారికి లింగాల గ్రామంలో తనదైన శైలిలో అన్నదానంతో పాటు పలుసేవా కార్యక్రమాలులో ముందు ఉంటారు. ప్రతి సంవత్సరం ఈడిగ శేషమ్మ జ్ఞాపకార్థంగా పదవతరగతి వాళ్ళకి పరీక్షలులో ఫస్ట్, సెకండ్ వచ్చిన వారికి బహుమతులు ప్రధానం చేయడం ఈ స్కూల్‌లో చేసే ప్రతి ఒక్క కార్యక్రమంలో ఏమైనా సహాయం అడిగిన ముందుంటాడు. అంతేకాకుండా లింగాల ఎంపీపీ పాఠశాలకి స్కూల్ లో పిల్లలకు ప్రేయర్ టైంలో కొన్ని మీటింగ్ లలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు సరిగా వినపడకపోవడం చూసి నవీన గౌడ్ మైకును స్పీకర్ బాక్స్ ను బహుమతి ఇప్పించడం జరిగిందని లింగాలలో నేను బాల్యంలో స్కూల్‌లో చదివాను కాబట్టి నా స్కూల్ అభివృధి చెందితే ఎంతో సంతోషంగా ఉంటుంది అని పిల్లల తల్లి తండ్రులు నాకూ ఒక చిన్న విన్నపం ప్రతి ఒక విద్యార్థి మంచి మార్కులు సాధించాలని మన లింగాల గ్రామము కి మంచి పేరు తీసుకురావాలని మరియు విద్యార్థులు బాగా చదువు కొని మన గ్రామానికి,జిల్లాకి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని, ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడంలో ఆ ఆనందమే వేరు అని నవీన్ గౌడ్ తెలుపడం జరిగింది. మా కుటుంబం ఒక పేద మధ్య తరగతి కుటుంబం, అయినా నాకు మనసులో ఒకరికి సహాయం చేసే ఆలోచన ఉన్నట్లు మీరు కూడ ఒకరికి సహాయం చేసి ప్రతి ఒక్కరి ఏదో ఒక ఉన్నదంట్లో సహాయపడాలని నవీన్ గౌడ్ తెలిపారు.

# ఎ.ఆర్.ఎస్.ఐ కుటుంబానికి చెక్కు అందజేత



నేటి సాక్షి :కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎ.ఆర్.ఎస్.ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన జగదీష్ చంద్రమండల్ (1993 పోలీస్ బ్యాచ్, స్వస్థలం: కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం, నజురుల్‌నగర్) గారి కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్, వీడో ఫండ్ కలిపి మొత్తం రూ.99,800/- విలువ చేసే చెక్కును జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన సతీమణికి అందజేశారు. ఈ సందరరేగా ఎస్పీ వారి కుటుంబ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొని, పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర అన్ని బెనిఫిట్లు తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, అవసరమైన ప్రతి సమయంలో శాఖ అండగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ (అడ్మిన్) వామనమూర్తి, డి.పి.ఓ సూపరింటెండెంట్ రవి, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్**



## ఎండపల్లి మండలాన్ని కమ్ముకున్న పొగమంచు

**నేటి సాక్షి, ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో గురువారం రాత్రి చలి తీవ్రత కాస్త తగ్గినా శుక్రవారం ఉదయం వరకు మండలాన్ని పొగమంచు కమ్ముకుంది. రాయపట్నం-కరీంనగర్ రహదారి వెంట నడుస్తున్న వాహనాలు పొగమంచు కారణంగా పొద్దంతా కూడా లైట్లు వేసుకుని వాహనాలు నడిపే పరిస్థితి నెలకొనడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం 9 గంటల వరకు పొగమంచు తీవ్రత కొనసాగింది. ఉదయం 10 గంటలకు కూడా సూర్య కిరణాలు పలకరించక పోవడంతో పర్యావరణ ఆస్వాదకులు పడిగాపులు కాశారు. ఆంగ్ల కొత్త సంవత్సరంలో ఎండపల్లి మండల ప్రజలకు ఇదో కొత్త అనుభవం ఎదురైంది.

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**నేటి సాక్షి- మేడిపల్లి :** భీమారం మండల కేంద్రంలోని ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. ఆయన సూచనల మేరకు భీమారం మండల కేంద్రానికి చెందిన యువ రైతు స్వామి రెడ్డి ముందుకొచ్చి రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందరరేగా రక్తదానం చేసిన స్వామి రెడ్డిని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

## ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన దళితుడు



**నేటి సాక్షి, నల్లబెల్లి జనవరి 02 :** నల్లబెల్లి మండలం,రుద్రగూడెం గ్రామంలో బాటను ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గంగారపు లింగయ్య తీవ్ర నిరసనకు దిగారు. రుద్రగూడెం గ్రామ వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం సంచలనంగా మారింది. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ వెంటనే రుద్రగూడెం గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వారి కాలజాత బృందంచే మత్తు పదార్థాల పై రోడ్డు భద్రత, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్, స్టూడెంట్స్ కౌన్సిల్లరర్. శివకుమార్, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన




**నేటిసాక్షి, నల్లగొండ :** పట్టణంలోని ఎన్జీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన, మహిళా సాధికారిత విభాగం, ఎస్ ఎస్ యూనిట్స్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలపై వేధింపులు, మరియు మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ బృందం మాట్లాడుతూ, మహిళలను ఎవరైనా, ఎక్కడైనా ఆకతాయిలు అవమానించిన, అల్లరి చేసిన, వేధించిన సెల్ : 8712670235 లేదా 100 నెంబర్స్ కు పిర్యాదు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంతటి శ్రీనివాసులు, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ గంజి భాగ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఏఎస్ఐ రామ్ రెడ్డి ,కృష్ణారెడ్డి, నర్సింగ్ కోటయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ అప్డేట్‌లో డాక్టర్ వ్యాసం ప్రచురణ

### జగిత్యాల వైద్యుడికి దక్కిన అరుదైన అవకాశం



Dr. Bheemanathini Shankar
M.D., F.I.C.P.
Shankar Hospital
Jagtial

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ భీమనాతిని శంకర్ కు అరుదైన అవకాశం దక్కింది. మెడిసిన్ అప్డేట్ - 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమైంది. వైద్య రంగంలో కొత్త కొత్త అంశాలు, ఆవిష్కరణలతో ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలోని జేపీ బ్రదర్స్ ద్వారా ప్రచురితమయ్యే మెడిసిన్ అప్డేట్ 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్రాసిన శ్వాసకోశ ఉబ్బస వ్యాధులు–ఆధునిక చికిత్స పద్ధతులు అనే వ్యాసం ప్రచురితమైంది. ఈ వైద్య గ్రంధాన్ని ఈనెల 29న బీహార్ రాజధాని పాట్నాలో జరిగే ఫిజీషియన్ల జాతీయ సదస్సులో ఆవిష్కరించనున్నారు. ఇలాంటి అరుదైన అవకాశం దక్కడంతో డాక్టర్ శంకర్ ఈ సందర్భంగా తన గురువులకు, సహచర వైద్య మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య వృత్తిలో ఉండే ప్రతి వ్యక్తికి ఉపయోగపడే వైద్య గ్రంథంలో జగిత్యాల ప్రాంతానికి చెందిన డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమవడం పట్ల పలువురు వైద్యులు డాక్టర్ శంకర్ ను అభినందించారు.

# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి తొగుట జనవరి 02** పిఆర్టియు టిఎస్ క్యాలెండర్‌ను తొగుట నర్సయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొగుట అధ్యక్షులు పుల్లగూర్ల రాంచందార్రెడ్డి, పధ్రాన కార్యదర్శి బత్తుల సురేందర్ రెడ్డి, గెజిటెడ్ పధ్రానోపాధ్యాయులు శీఅంజిరెడ్డి, శీమధు, రాష్ట అసోసియేట్ అధ్యక్షులు హనుమారెడ్డి, వెంకట గౌరా రెడ్డి, సుధాకర్, గౌరీశంకర్ రెడ్డి, నేరెళ్ళ లక్ష్మయ్య,జిల్లా బాధ్యులు రాంబాబు, పరమేశ్వర్, వెంకటయ్య, శీధర్, నర్సింలు, శివయ్య,శీన్రివాస్, శంకర్, నారాయణ,వెంకటేశం, విజయభాస్కర్, భూమయ్య ,శీనివాస్, సరళ, వనజ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొగుట మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పాథ్రమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, అమలు చేయాలని,పెండింగ్‌లను, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,ఉపాధ్యాయులకు నుండి మినహాయింపు నివ్వాలని, విధానాన్ని రద్దు చేయాలని, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పభ్రుత్వాన్ని డిమాండ్ చేశారు


# గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

### మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య..



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు మరికల్ గ్రామ వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మరికల్ గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. పలు సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాడు సభ్యులను సర్పంచ్ కోరారు. ఈ సమావేశంలో మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గోరే కటికే కాజా, వివిధ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



**నేటి సాక్షి తొగుట జనవరి 02:** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బండకాడి సత్తవ్వ నిన్న రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి 2500 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాత్కుల వెంకటేశం,బెజ్జనైన అనిల్, బెజ్జనమైన రాములు,పోతరాజు రవీందర్, కల్లేపు భాను,గడ్డమీది బాలయ్య,బెజ్జనమైన ప్రవీణ్, గంగోళ్ళ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు దుప్పట్లు పంపిణీ

### • డిప్యూటీ తాసిల్దార్ ,అరుణ భూపాల్



**నేటి సాక్షి 03 కొత్తపల్లె:** నందికొట్కూరు నియోజకవర్గంలో ఆత్మకూరు తాలూకా కొత్తపల్లె తహసిల్దార్ ఆఫీస్ లో డిప్యూటీ తహశీల్దార్‌గా అరుణ భూపాల్ విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇప్పుడు ఉన్న పరిస్థితిలలో ఒకరికి స్వఛ్ఛందంగా సహాయం చేయాలి అనే ఆలోచన చాల మందిలో ఒకరికి ఉంటుంది. ఆ ఒక్కరే అరుణ భూపాల్.. నందికొట్కూరు నియోజవర్గంలో ఎక్కడ రోడ్ల పైన అనాధలు కనిపించిన వెంటనే చలించిపోయి, రోడ్లపైన పడుకొని ఉన్నవారి దగ్గరకు వెళ్ళి దుప్పట్లు పంచుతారు. ఇప్పుడు జనవరి నెలలో చాలా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎక్కడైతే అనాధలుగా కనిపిస్తే చాలు వెళ్లి దుప్పట్లు పంచడం, పేద గుడిసెల్లో నివసిస్తుంటే అక్కడికి వెళ్లి దుప్పట్లు పంపిణీ చేస్తూ ఉ ంటుంది .ప్రతి సంవత్సరం ఎక్కడ ఎక్కడ ఉద్యోగం చేసిన ఆమె నవంబర్ నెల నుండి జనవరి లాస్ట్ వరకు ఇలాంటి అనాధలకు స్వఛ్ఛందంగా దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతుంది. ఇలా 20 సంవత్సరాల నుండి ఇలాంటి స్వఛ్ఛంద సేవా కార్యక్రమాలు అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతుంది. ఎక్కడైతే మహిళలు దుస్తులు లేకుండా తిరుగుతారో అక్కడ ఆ మహిళా అనాధలకు చీరలు పంపిణీ కూడా చేస్తూ ఉంటుంది. ఆత్మకూర్ సంగమేశ్వరం సర్కిల్ వద్ద తమిళనాడుకు చెందిన మహిళ డిప్యూటీ తాసిల్దార్ అరుణ వారికి కు కనబడడం అక్కడే ఆమె దుప్పట్లు పంపిణీ చేశారు. కాబట్టి ఈమె కు ఉన్న సేవా చేయాలని ఆలోచన ప్రతి ఒక్కరు ఒకరికి మనం చేతనైన సహాయం చేయాలని మనం ఇప్పుడు సంతోషంగా ఉన్నామంటే మన తల్లీ తండ్రులు చూపిన ప్రేమ,దేవుడు ఆశీస్సులు దీవెనలు ఉండబట్టి ఇప్పుడు మనం ఏ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేం. ఈ జీవితం నీటిలో బుడగ లాంటిది కాబట్టి మనం ఉన్న కొద్దిరోజులు కలతలు కలహాలు విడనాడాలి. మనం ఒకరికొకరు ప్రశాంతంగా, కలిసి మెలసి జీవితాంతం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ నవ్వుతూ మన చుట్టూ ఉండేవారికి సంతోషాన్ని వ్యక్తపరచాలి. ప్రతి ఒక్కరితోనూ స్నేహపూర్వకంగా మాట్లాడుకోవాలి అనాథలుగా ఎవరు కాకూడదు. అన్ని ఉన్న కూడా కొంతమంది రోడ్ల పైన మనశ్శాంతి లేక, మానసికంగా తిరుగుతుంటారు. కాబట్టి ప్రతి ఒక్కరు గమనించాల్సిన విషయం ఏమిటి అంటే తల్లి తండ్రులు ఉన్నపుడే బాగా చదువుకొని ఒక మంచి ఉన్నత స్థానంలో ఉండటం వలన తల్లి తండ్రులు వారికి మా పిల్లలు బాగా చదివి ఒక ఉన్నత స్థాయిలోఉండటం వలన వాళ్లకు కలిగే సంతోషం చెప్పలేనిది. ఇల తల్లి తండ్రులనీ పిల్లలు రోడ్ల మీద అనాథలుగా ఒదిలేస్తున్నారు, అంటే దానికి కారణం ఎన్నో ఎన్నో కారణాలు ఉన్నాయి. కాబట్టి మనిషిని మనిషిగా చూడాలి ప్రతి ఒక్కరిని ప్రేమించాలి సేవా చేయాలి. పెద్దలకు ఇల అనాథలుగా తిరుగుతున్న వారి పట్ల దయ, ప్రేమ జాలి అందరిలోనూ ఉండకపోవచ్చు కానీ మానసికంగా రోడ్లపైన తిరుగుతున్న వారిపై కూడా మానవత్వంతో ప్రతి ఒక్కరు ఆలోచించి ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని నా ముఖ్య ఉద్దేశం అని అరుణ భూపాల్ వారు తెలుపడం జరిగింది. ఈమె కొత్తపల్లె డిప్యూటీ తాసిల్దార్ అరుణ భూపాల్ కొత్తపల్లి ఆర్ఐ సుందరాజు పంపిణీ చేశారు.

# నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన రామసుబ్బమ్మ



**నేటి సాక్షి 03:** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామం నుండి భారీగా కార్యకర్తలతో అల్లూరుకి బయలుదేరి అక్కడ నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాంద్ర. శివానంద రెడ్డి, ఆయన సతీమణి మాంద్ర. ఉమాదేవి, నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త. జయసూర్యలకు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు చేతికి అందించి నూతన సంవత్సరం–2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగపూర్ నుండి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో, మరియు భవిష్యత్తులో మన పెద్దలు మాంద్ర. శివానందరెడ్డి, ఆయన సతీమణి మాంద్ర. ఉమాదేవి, ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి లు మరియు మా వేంపెంట గ్రామ, నియోజవర్గ, మన రాష్ట్ర పరిధిలందరూ రాజకీయాలకతీతంగా, కులమ తాలకతీతంగా, మతసామరస్యంతో, మానవత్వంతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో అన్నదమ్ములుగా జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్‌కుమార్, బొమ్మ రాజేష్, వేమా రెడ్డి,యువరాజు, భాస్కర్, రత్నాకర్ చిన్నస్వామి ఆచారి, సుబ్బారావు, ముద్దపాటి ప్రసాద్, నంబర్ లక్ష్మన్న,రమేష్ రెడ్డి, జీవన్న, నాగేశ్వర్ నాయక్, జనసేన శేషు, మహానంది, జనార్ధన్ నాయక్, రాముడు, కుటుంబరావు, గోవిందయ్య ఆచారి, పక్కీరయ్య, నారాయణ, సుధాకర్, దూదేకుల హుస్సేన్, రామచంద్రుడు, ఆంథోనీ, కిరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు





**నేటి సాక్షి 03 పాములపాడు:** పాములపాడు ఎస్సై–పి.తిరుపాలుకు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్. ముర్తుజాఅలీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా. శ్రీకాంత్, షేక్. మహబూబ్ బాష, గోవిందులు స్వీట్లు, పండ్లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె.అంకన్న, మండల కో ఆప్టెడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్, గోవిందు, షేక్.మహబూబ్ బాష లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం–2026 లో, మరియు భవిష్యత్తులో ఎస్సై– పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్యూటీ సిఎం కొండగట్టు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు





### • ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్ పి అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల:** శనివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లు పరిశీలించారు. డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం హెలిప్యాడ్, శిలాపలకం మరియు గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రేపటి పర్యటన నేపథ్యంలో కొడగట్టు ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు, మరియు పోలీసు బందోబస్త్ ఉంటుందని తెలిపారు.

# మత్స్యకారుల విడుదలకు కేంద్రం జోక్యం చేసుకోవాలి

**నేటి సాక్షి తిరుపతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్బంధించిన ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖా మంత్రి డా.జైశంకర్‌కు, అలాగే బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖలు రాసి తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. విజయనగరం జిల్లాకుచెందిన మత్స్యకారులు గత ఏడాది అక్టోబర్ 21న బంగాళాఖాతంలో పశ్చిమ బెంగాల్ తీరానికి సమీపంలోని మిడ్ సీ ప్రాంతంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో అనుకోకుండా సముద్ర సరిహద్దులు దాటిన కారణంగా బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ సిబ్బంది వారిని వారి మత్స్యకార పడవతో సహా అదుపులోకి తీసుకున్నట్లు ఎంపీ లేఖలో ప్రస్తావించారు. ఈ మత్స్యకారులు సంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారని, వారి నిర్బంధం కారణంగా కుటుంబాలు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి నేర ఉద్దేశం లేదని, సాధారణ మత్స్యకార కార్యకలాపాల సమయంలో జరిగిన అప్రమత్తత లోపమే ఇందుకు కారణమని ఎంపీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలను అనుసరిస్తామని బంగ్లాదేశ్ కూడా సంతకం చేసిన దేశమని, ఆ చట్టంలోని ఆర్టికల్ 73.2, 73.3 ప్రకారం మత్స్యకారులతోపాటు వారి పడవను వెంటనే విడుదల చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా దృక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని తొమ్మిది మంది భారతీయ మత్స్యకారులను వారి పడవతో సహా త్వరితగతిన విడుదల అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్ బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.



# ఫిలిం సొసైటీ కమిటీకి ఘన సత్కారం

**నేటి సాక్షి :** తిరుపతి ఎస్బిఐ కాలనీలోని కార్యాలయం నందు ఫిలిమ్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిధి గా ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ అధినేత ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తిరుపతి ఫిలిం సొసైటీ నుండి ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా ఎంపిక చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ నూతన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం వేణుగోపాల్ రెడ్డి ని మరియు అధ్యక్షులు వైయస్ బాబు గారిని దుశాలాలతో సత్కరించి మెమెంటో లు అందించారు. తిరుపతి ఫిలిం సొసైటీలో ఉన్న కార్యవర్గం మొత్తం వారికి ఉన్న సమయాన్ని మరియు ఆర్థిక వనరులను తిరుపతి ఫిలిం సొసైటీకి వినియోగించి అందరికీ ఆహ్లాదాన్ని కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సి .ఆర్.



శేషగిరిరావు, కోశాధికారి బుజ్జిబాబు, కాసారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం

- **జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్ .సోఫియా**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వర సేవలు అందిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్.సోఫియా అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ట్రెజరీ అధికారి ఛాంబర్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన పెన్షనర్ల 2026 టేబుల్ క్యాలెండర్లు,గోడ క్యాలెండర్లు జిల్లా ట్రెజరీ అధికారి సి. హెచ్.సోఫియా ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారిణి మాట్లాడుతూ**



పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సేవలు అందిస్తున్న సంఘం ప్రతినిధుల ను అభినందించారు. టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు,పెన్షనర్లకు సకాలంలో వేతనాల,పెన్షన్ల బిల్లులు ,మెడికల్ రియంబర్స్ మెంట్,తదితర ప్రయోజనం బిల్లులు సత్వరం మంజూరులో ప్రధాన పాత్ర వహిస్తున్న జిల్లా ఏ.టి.ఓ.మదుకుమార్, ఎస్.టి.ఓ.లు గణేష్, లావణ్య, అసిస్టెంట్ రవికుమార్‌ల సేవలను అభినందించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ ఆయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని, మెరుగైన ఫిట్మెంట్ తో పీఆర్సి మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.లు గణేశ్, లావణ్య, అసిస్టెంట్ రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, రిటైర్డ్ జిల్లా అటవీశాఖ అధికారి పూసాల అశోక్ రావు, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావ్,ఎమ్.డి.యాకూబ్, నాయిని సంజీవ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ, కె.సత్యన్నారాయణ, కట్ట గంగాధర్, ఎమ్.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిఫిన్‌లో బల్లి పునరావృతమవుతున్న నిర్లక్ష్యం

- **అధికారుల అలసత్వమే ప్రజల ప్రాణాలకు ముప్పు**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఉన్న ఓ టిఫిన్ సెంటర్‌లో చోటుచేసుకున్న ఘటన మరోసారి హోటళ్ల అపరిశుభ్రతను బయటపెట్టింది. టిఫిన్ చేస్తున్న మహిళ ప్లేట్‌లో బల్లి కళేబరం బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఆహారం తీసుకున్న మరో పది మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరు చిన్నారులు ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. బాధితులను వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇది మొదటిసారి కాదొ గతంలోనూ ఇలాంటి ఘటనలే జరిగాయని, ఈ సంఘటనపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా జగిత్యాల పట్టణంలో పలుమార్లు హోటళ్లలో అపరిశుభ్రత కారణంగా ఆహార విషపూరితం, కలుషిత ఆహార ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తున్నారు. అయితే అప్పట్లో అధికారులు కేవలం నామమాత్రపు చర్యలకే పరిమితమవడం వల్లే నేటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. హోటళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన ఆహార భద్రతా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు బాధ్యతలు విస్మరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేని హోటళ్లు, పరిశుభ్రత పాటించని టిఫిన్ సెంటర్లు యథేచ్ఛగా నడుస్తుండటమే ఈ దుస్థితికి



కారణమని స్థానికులు అంటున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పట్టణవ్యాప్తంగా అన్ని హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నాణ్యతలేని ఆహారం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముందు జరిగిన ఘటనల నుంచైనా పాఠం నేర్చుకోకపోతే ఇలాంటి ప్రమాదాలు మళ్లీ మళ్లీ జరగక తప్పదు. ప్రజల ప్రాణాలపై ఆటలాడే నిర్లక్ష్యానికి ఇకైనా అరికట్టాలి.

# ఔదార్యం చాటుకున్న పదో తరగతి మిత్రులు



**నేటి సాక్షి, ఎండపల్లి:** తమ స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా నష్టపోయిన విషయం తెలిసిన చిన్ననాటి స్నేహితులు తమకు తోచినవిధంగా సహాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పెద్ది కృష్ణ ప్రస్తుతం తీవ్రమైన ఆరోగ్య సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం ఖర్చుల వ్యయం అధికంగా ఉండటంతో బాధితుడి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇలాంటి కష్ట సమయంలో 2007-2008 విద్యా సంవత్సరంలో కొత్తపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న సహచర మిత్ర బృందం లోని 15 మంది 10 వేల రూపాయలు పోగు చేసి బాధితుని కుటుంబానికి అందించి పెద్ది కృష్ణ త్వరగా కోలుకోవాలని ఆప్త మిత్రులు ఆకాంక్షించారు. కలిసి చదువుకున్న సహచర మిత్రులు బాధ్యతతో పాటు ఐక్యతను చాటుకున్నందుకు వారిని పలువురు అభినందిస్తున్నారు.

# సభ నడపటం రావడం లేదు.


**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ జరిగే పద్ధతి చాలా గందరగోళంగా ఉంది. స్పీకర్ మాట్లాడే పద్ధతి అస్సలు బాగాలేదు. ముఖ్యమంత్రి ని విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైకు ఇవ్వను" అని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం. ప్రతిపక్షాలు అసెంబ్లీకి వచ్చేది ప్రజల పక్షాన పోరాడటానికి కానీ, ముఖ్యమంత్రిని పొగడటానికికాదు అని స్పీకర్ గుర్తుపెట్టుకోవాలి. ప్రధాన ప్రతిపక్షం గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కటమే. మూసి కంపు కంటే ముఖ్యమంత్రి గారి మాటల కంటే ఎక్కువగా ఉంది.మూసి ప్రక్షాళన కంటే ముందు ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ తో ప్రక్షాళన చేయాలి. స్పీకర్ ఇప్పటికైనా అసెంబ్లీ రూల్స్ చదువుకొని, ప్రతిపక్షాలకు ఉన్నటువంటి హక్కులను కాలరాయకుండా మెలగాలి. స్పీకర్ అంటే ప్రతిపక్షాలకు అధికారపక్షాలకు సమానంగా అవకాశాలు ఇవ్వాలి. నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. పక్షపాత ధోరణి వీడాలి. చేతకాకపోతే స్పీకర్ పదవి వదలాలి.

# బీఆర్ఎస్‌లో చేరిన ప్రవీణ్

**పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షులు ప్రవీణ్ ను గులాబీ కండువా కప్పి బీ ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఎస్సీ.సెల్ అధ్యక్షులు దేవేందర్ మైలారం, రాజు నాయక్ వెంకటేష్, రవి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఉప కమిషనర్



**నేటి సాక్షి చౌడేపల్లి2:** ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న మరియు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము .ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి .నూతనముగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, మర్యాద పూర్వకముగా కలిసి దేవస్థానమునకు శ్రీ అమ్మవారి దర్శనార్ధము విచ్చేయవలసినదిగా ఆహ్వానించారు ఈ కార్యక్రమములో అన్నమయ్య జిల్లా, దేవదాయ శాఖ, సహాయ కమీషనరు శ్రీ విశ్వనాధ్, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి రాజీనామా చేసిన ప్రవీణ్ కుమార్



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని మైలారం గ్రామ కమిటీ అధ్యక్షులు మదులపల్లి ప్రవీణ్ కుమార్ మైలారం గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 14 సంవత్సరాలుగా పనిచేయడం జరిగింది. కానీ మధ్యంతరంగా బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లకి పార్టీ అధిష్టానం మండల నాయకత్వం కొత్తగా చేరికైన వాళ్లపై శ్రద్ధ చూపడం నాకు కొంచెం బాధ కలిగించిన విషయం కాబట్టి నేను గత 15 రోజుల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నాకు అనుకూలమైన వ్యక్తికి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయిన బి శాంతి బాయి దేవేందర్ నాయక్ కి మద్దతు తెలియజేయడం జరిగింది.అందుకు నేను పార్టీ విడాలని ఇష్టం లేకున్నా కూడా మా గ్రామంలో జరుగుతున్నటువంటి పార్టీ వైఖరి నిమిత్తం నేను కాంగ్రెస్ పార్టీకి గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను. తర్వాత నా రాజకీయ భవిష్యత్తు కొరకు నేను త్వరలో నిర్ణయం తీసుకుంటాను 14 సంవత్సరాలుగా నాతో కలిసి పని చేసిన మిత్రులందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ఈ రాజీనామాను ఆమోదించాలని మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ కి తెలియపరుస్తున్నాను.

## గంగమ్మకు అభిషేకం



**నేటి సాక్షి చౌడేపల్లి జనవరి 2:**శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారికి విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం రాహుకాల సమయంలో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:** ధర్మపురి శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో శుక్రవారం రోజున గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయించడం జరిగింది మూగల అంజయ్య శారద ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రొసీడింగ్ అందజేసి ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయించడం జరిగింది ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా మంజూరు చేపిస్తానని మంత్రి మాట ఇవ్వడం జరిగింది ఇల్లు మంజూరు పత్రం తీసుకున్న మరుసటి రోజు ముగ్గు పోసినందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ మాజీ ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ కందుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వేద ఆశీర్వచనం..



**నేటి సాక్షి తిరుపతి:** చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వేద పండితులు ఆశీర్వదించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసంలో శుక్రవారం అవిలాల ఎంపీటీసీ హరి కృష్ణారెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ఆయనకు శుభం కలగాలని వేద ఆశీర్వచనం ఇప్పించారు.

# నాణ్యమైన విద్యాబోధనకై కృషి చేయాలి..

- - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ , డి. ఇ. ఓ. రాము



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ ఉపాధ్యాయుడు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీ రాజా గౌడ్ పిలుపునిచ్చారు. స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మరియు జిల్లా విద్యాధికారి కె. రాము తో కలిసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు, శిక్షణ, బోధనా నైపుణ్యాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారని, వారి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యతఅని స్పష్టం చేశారు.పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాల ఒక ఉత్తమ విద్యా కేంద్రంగా మారాలనే దిశగా పనిచేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం పోషన్ అభియాన్ అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఇది జిల్లా విద్యా శాఖ సమిష్టి కృషికి నిదర్శనమని జిల్లా విద్యాధికారి కె. రాముకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు జిల్లా విద్యా శాఖ కృషి చేస్తోందని చెప్పారు. ఉపాధ్యాయుల సహకారంతో జగిత్యాల జిల్లా విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా బాధ్యులు బండి శ్రీనివాస్, గుండెల నరేష్, పూర్ణచందర్, తిరుపతి చారి, నంద్యానాయక్ అలాగే వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిరిపురం రాజేష్, విద్యామని కృష్ణ, కొండెరి గంగాధర్, జమీరొద్దీన్, అన్నం మహేష్, తిరుపతి రెడ్డి, మురళి తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



- సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి
- అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

**నేటి సాక్షి:** గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లె గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసిక ఎదుగుదల బాగుండడంతో పాటు వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు గుడ్లు తాజా ఆకుకూరలు పప్పు దినుసులు చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను ప్రతిరోజు తప్పక తీసుకోవాలని సూచించారు చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఆయన కోరారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసమ్ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ మామిడి జైపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి జైపాల్ రెడ్డి ఆంగన్వాడీ సూపర్ వైజర్ కవిత, ఆంగన్వాడీ టీచర్ పులి శారద,తల్లులు రేణుక మౌనిక రమ్య లావణ్య శారద నాగవ్వ గర్భవతులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో అప్రమత్తంగా ఉండాలి

- అప్రమత్తతే ఆరోగ్యానికి రక్ష.
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి స్వర్ణకుమారి.

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి మీడియా తో ప్రస్తుతం చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ వ్యాధి సంబంధిత వ్యక్తులు చలి నుండి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చలి కాలంలో బయటికి వెళ్లినప్పుడు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా ఉన్ని దుస్తులు ధరించాలని చెవులలోకి చల్లటి గాలి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా చిన్నపిల్లలను బయటికి తీసుకెళ్లినప్పుడు వెచ్చగా ఉంచే విధంగా కాళ్లు, చేతులు, తల,శరీరానికి ఉన్ని దుస్తులు ధరింపజేయాలని, వృద్ధులు కూడా చలికి గురికాకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ చలి నుండి జాగ్రత్తలు పాటిస్తూ వారి దినచర్యలు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా జ్వరము, దగ్గు, జలుబుకు గురి అయినట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో తెలిపారు.



# నూతన నియామకం



- తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా గూడెల్లి మల్లేశం

**నేటి సాక్షి, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన గూడెల్లి మల్లేశం ముదిరాజ్‌ను ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ ముదిరాజ్ తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా గూడెల్లి మల్లేశం నియామకం చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘాల కోసం నిరంతరం కృషి చేస్తూ జాతి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తు వారి సమస్యల పరిష్కారం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తు అదేవిధంగా ప్రభుత్వ ఫలాలను ముదిరాజ్ జాతికి అందే విధంగా కృషి చేస్తూ మరియు బీసీడీ నుంచి ఏ కొరకు అన్ని ముదిరాజ్ సంఘాలను కలుపుకొని సాధించుకునే దిశగా కృషి చేస్తామని అలాగే నా నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర నాయకులకు, జిల్లా మన ముదిరాజ్ అధ్యక్షులు సిద్ధి సంపత్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ అలాగే కరీంనగర్ జిల్లా ముదిరాజ్ నాయకులు మంద నాగేష్ ముదిరాజ్ , చిక్కుడు రాజయ్య ముదిరాజ్ , గూడెల్లి రాజకుమార్ ముదిరాజ్, రంగనవెని లక్ష్మణ్ ముదిరాజ్ ,లాల మురళిముదిరాజ్ మిత్రులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్‌కి వైఫై సదుపాయం



- పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి సొంత నిధులతో సహాయం

**నేటి సాక్షి చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో విద్యాభివృద్ధికి మరో మంచి అడుగు పడింది. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌తో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి తన సొంత నిధులతో ఐదు సంవత్సరాల పాటు వైఫై ఇంటర్నెట్ సదుపాయం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా ఉండకూడదనే ఆలోచనతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. డిజిటల్ విద్య ఈ రోజుల్లో అత్యంత అవసరంగా మారిన తరుణంలో, ఆన్‌లైన్ క్లాసులు, పోటీ పరీక్షల సమాచారం, విద్యాసంబంధిత వీడియోలు వంటి వాటిని సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ వైఫై సదుపాయం కీలకంగా ఉపయోగపడనుంది. ముఖ్యంగా గ్రామీణ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది ఒక పెద్ద అవకాశం అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లల చదువే గ్రామ భవిష్యత్తు అని నమ్ముతూ, రాజకీయ నాయకుడిగా కాకుండా సమాజ బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి చర్యకు గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే ఇలాంటి ముందడుగులు ఎంతో అవసరమని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక







**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ;** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడూరి దేవదాస్, ఉపాధ్యక్షుడిగా కోడూరి రమేష్, కోశాధికారిగా కోక్కుల వంశీ, ముఖ్య కార్యదర్శిగా తాటికొండ దేవరాజం, ప్రధాన కార్యదర్శిగా జక్కుల లక్ష్మీ నరసయ్య, సలహాదారునిగా జక్కుల శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా జక్కుల బ్రహ్మానందం, తాటికొండ గణేష్, తాటికొండ రాజేందర్, తాటికొండ నరేష్, తాటికొండ వనిత, తాటికొండ రాజేశ్వరి, జక్కుల లక్ష్మీ నర్సయ్య, మంచే గణేష్ సంఘంతో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు మీడియాకు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామన్నారు. నూతన కార్యవర్గం నూతన సంవత్సరం రోజున ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నపిల్లల విక్రయాలపై పిర్యాదు

- ఉపాధ్యాయ వృత్తికే కళంకం
- చిన్నపిల్లల అమ్మకాలు చేస్తున్న కుటుంబం
- ప్రభుత్వ జీతం సరిపోలేదేమో!

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి జనవరి 2:** అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలంలోని గాంధీవీధికి చెందిన కోలా గౌతమ్ గోసలకురప్పల్లిలో అంద ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయనకు ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలు సరిపోలేదేమో అతను తన కుటుంబ సభ్యుల ద్వారా చిత్తూరు (ప్రస్తుతం అన్నమయ్య)జిల్లా, చౌడేపల్లి మండలం, దిగువపల్లి గ్రామపంచాయతీ, యానాదిపాళ్యం నుండి చిన్నపిల్లలను తక్కువ రేటుకు కొనుకొని శ్రీకాకుళం, విశాఖపట్నం వంటి ప్రాంతాలలో అధిక మొత్తంలో విక్రయాలు జరుపుతున్నారు. గత వారం క్రితం కూడా ఒక ఆడపిల్లను ఒక మహిళ తెచ్చివాళ్ళకు ఇవ్వడంతో చుట్టు ప్రక్కల వాళ్ళు చూడటం, చంటిబిడ్డ లేనిఇంట్లో పిల్లల ఏడుపు వినిపించడం వంటివి గమనించిన చుట్టుప్రక్కల వాళ్ళు వాళ్ళ ఇంటికి తరచుగా వచ్చివెళ్ళే మహిళను విచారించగా నలభైవేలుకు ఆడపిల్లను అమ్మానని,ఇంకో మగపిల్లవాడ్ని సైతం డెబ్బై వేలుకు అమ్ముతున్నట్లు తెలిపింది. వాళ్ళు మాకు ఒక పిల్లవాడు కావాలంటే గాంధీ విధిలో ఉన్నశిల్పా, కుమారమ్మ, గౌతమ్‌తో మాట్లాడండి అని చెప్పడం జరిగింది. ఈ విషయం గతవారం పత్రికల్లో వచ్చినది, ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళగా పక్కా ప్రణాళికతో పట్టుకోవాలని, స్కెచ్ వేశారు. ఐతే సదరు విక్రయ ముఠా సభ్యులు అనునిత్యం గొడవలు చేస్తుండటంతో సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ(కార్డ్స్) స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పిజిఆర్ఎస్ లో చిన్నపిల్లల విక్రయాల పై పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు నెంబర్ సిటిఆర్ 20260102972 గా నమోదు చేసి, సదరు సమస్య పరిష్కారం కొరకు యస్.హెచ్.ఓ చౌడేపల్లి వారికి పంపడమైనదని వారు తెలియజేశారు. ఐతే ఈ సమస్య పైన గతంలోనే ఐసిడిఎస్ వారికి తెలియజేయడం జరిగింది. ఐసిడిఎస్ వారు నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఐతే ఎటువంటి నిఘాలేనందున శుక్రవారం పిజిఆర్ఎస్ నందు పిర్యాదు చేశామని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సమస్యలపై కొత్త సర్పంచుల ప్రత్యేక దృష్టి





**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలోని గ్రామ పంచాయతీల్లో పేరుకుపోయిన దీర్ఘ కాలికంగా తిష్టవేసిన అనేక సమస్యలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళిక బద్ధంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు ముందుకు సాగుతున్నారు. గుల్లకోట గ్రామంలో సర్పంచ్ గొల్లపల్లి మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో చికెన్ సెంటర్లు, ఫిష్ సెంటర్లు, హోటల్ నిర్వాహకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ, కుక్కల బెడద నివారించేందుకు.. చెత్త, వ్యర్థాలు ఇష్టారీతిన పడేయకుండా డబ్బాలో నిల్వ చేయాలని దీనిని సేకరించేందుకు ప్రతిరోజు సాయంత్రం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు సహకరించాలని సూచించారు. సమావేశంలో నిర్ణయించినట్టుగానే సాయంత్రం ఐదు గంటలకు పోగుచేసిన వ్యర్థాలను ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్‌కు తరలించారు. కొత్తపేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కరీంనగర్– రాయపట్నం రహదారికి ఇరువైపులా దట్టంగా వ్యాపించిన పిచ్చి మొక్కలను ప్రయాణికుల ఇబ్బంది దృష్ట్యా చదును చేశారు. అదేవిధంగా వైన్స్ ఎదురుగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు డి 83 కెనాల్ లింక్ నీటి పంపిణీ పైపు లైన్ వద్ద పక్క గోడలు కూలిపోవడంతో ప్రదేశం ఇరుకుగా మారింది. దీనిపై నీటి పారుదల శాఖ ఏ.ఈ మహ్మద్ అసీరుద్దీన్ కు వివరించగా ఆయన గ్రామంలో సందర్శించి పనిని అంచనా వేసి పరిష్కారం దిశగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంకు నూతన సర్పంచులు ఉత్సాహంతో చొరవ చూపుతున్న తీరుపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంల్లో పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దారుణ హత్య

## హత్యకు పాల్పడ్డ ఇద్దరు నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ కరుణాకర్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లికి చెందిన కొలగాని అంజయ్యను జగిత్యాల పట్టణానికి చెందిన బాసోజి శ్రీనివాస్ ఇతని కొడుకు వేణు చారీలు కలిసి డిసెంబర్ 31 న దాడి చేసి చంపినట్టు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మృతుడు అంజయ్యకు నిందితుడు శ్రీనివాస్ చిట్టి డబ్బులు రూ 12000 ఇచ్చేది ఉండగా అట్టి డబ్బులు ఇవ్వమన్నందుకు. నిందితులు ఇద్దరు పథకం ప్రకారం పిలిపించుకుని దాడికి పాల్పడ్డారు.

# రైతుల సంక్షేమమే కర్తవ్యం



**నేటి సాక్షి - జగిత్యాల:** రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ ముందుకు వెళ్తుందని రాజు బి.సుదర్శనం తెలిపారు. అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను పరిష్కరించే 'పొలం బాట' విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సర్కిల్లో 203 కార్యక్రమాలు నిర్వహించి 303 వంగిన స్తంభాలు,1874 లూజ్ లైన్లు, 1349 మధ్య స్తంభాలు ఏర్పర్చామన్నారు. ట్రాన్స్ఫార్మర్లకు సరైన ఎర్తింగ్ కల్పించామన్నారు.

# డెమోక్రటిక్ పార్టీలో చేరికలు



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ పట్టణంలోని మైనారిటీ పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం కొత్తగా నియమికులైన వారిని వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి, తోడేటి శంకర్ గౌడ్, మహిళరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప ఆధ్వర్యంలో బారి చేరికలు అయినారు రాష్ట్ర సహాయక కార్యదర్శిగా కడారి శ్రీనివాస్, రాష్ట్ర విద్యార్థి ప్రధాన కార్యదర్శిగా రాట్టే రవీందర్, కొమురం భీం జిల్లా అధ్యక్షులు ఉప్పరి నగేష్, ప్రధాన కార్యదర్శిగా దుర్గం మారుతి ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్చార్జిగా బైరగోని సతీష్ గౌడ్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఏర్పుల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి స్వరూప, జిల్లా సహాయక కార్యదర్శిగా ఇరవేణి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా గాదే సురేష్, జిల్లా కోశాధికారిగా నాగోషే మొండి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా సింగం నగేష్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎండి కబీర్ అహ్మద్, మరియు జిల్లా నుండి భారీ చేరికలు చేరినారు .

# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ 22 లో ఇందిరమ్మ ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, జి ప్లస్ వన్) ఈరోజు ముగ్గు పోయడం జరిగింది. ఆ ఇంటి యజమాని వాయిదా బేగం అ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్ మరియు ఏ వన్ ఎలక్ట్రానిక్ తాహెర్. సర్వర్ చిరు సన్మానము చేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ పథకం ఎంతోమంది ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం, కొద్దిగా భూమి ఉన్న నిరుపేదలకు జి ప్లస్ వన్ ఇల్లు కట్టుకునే అవకాశం కల్పించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్ కృతజ్ఞతలు తెలిపినారు

# గుంలాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం

**కారు ఢీకొని వృద్ధుడి మృతి, మరో ఇద్దరికి గాయాలు**



**నేటి సాక్షి - కోరుట్ల:** కోరుట్ల మండలం గుమ్లాపూర్-వెంకటాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన 77 సంవత్సరాల వృద్ధుడు బుగ్గారపు వెంకటరాజం తన టీవీఎస్ ఎక్సెల్ బైక్ మీద దమ్మన్నపేట నుంచి కోరుట్లకు వచ్చి బ్యాంకు పని ముగించుకుని తిరిగి గ్రామానికి వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టాటా జస్ట్ కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో వెంకటరాజంకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు కూడా బలమైన గాయాలు తగిలి, వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలంలో రక్తపు మరకలు, వాహనాల శకలాలు చెల్లాచెదురుగా పడి ఉండటంతో స్థానికులు షాక్‌కు గురయ్యారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

### కారు డ్రైవర్ వివరాలు మరియు చర్యలు

ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌గా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన అంతడుపుల రాజేశంగా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య బుగ్గారపు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతోంది. డ్రైవర్ రాజేశం అతివేగం మరియు అజాగ్రత్త కారణంగా ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. స్థానికులు ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాలంటే మరిన్ని విచారణలు అవసరమని పోలీసులు తెలిపారు.

లిఅమ్మక్కపేట వద్ద రోడ్డు ప్రమాదంలి

# అమ్మక్కపేటలో కారు-బైక్ ఢీ

**తల్లి మృతి, కొడుక్కి గాయాలు**



**నేటి సాక్షి - మెట్ పల్లి:** ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట బస్టాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందడంతో పాటు, ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు అయినట్టు ఇబ్రహీంపట్నం ఎస్సై అర్కల అనిల్ తెలిపారు.

### ఎస్ఐ కథనం ప్రకారం..

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మీ (61) ఆమె కుమారుడు అయిన తాళ్లపల్లి సిరోజ్ కలిసి వర్షకొండ గ్రామానికి వెళ్లి తిరిగి సిరికొండకు వెళ్తుండగా, అమ్మకపేట బస్టాండ్ వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్టాండ్ వద్దకు చేరుకునేసరికి వీరు వెళ్తున్న ద్విచక్ర వాహనం నెంబర్ టియస్ 08 ఈవి 9328 కి ఎదురుగా మేడిపల్లి గ్రామానికి చెందిన మంతెన రమేష్ కారుని అదే గ్రామానికి చెందిన కొడిచెర్ల మధు అను వ్యక్తి అతివేగంగా కారు నెంబర్ టియస్ 21 ఎ 3929 నడుపుకుంటూ వచ్చి వఢీకొట్టారు. బైక్ పై నుండి కింద పడ్డ లక్ష్మి మరియు ఆమె కుమారుడు ఇద్దరికీ గాయాలవ్వగా, హుటాహుటిన మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ లక్ష్మి మరణించగా ఆమె కుమారుడు తాళ్లపల్లి సిరోజ్ నీ మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్టు చెప్పారు. మృతురాలి భర్త తాళ్లపల్లి గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు చెప్పారు.



# పాఠశాలను సందర్శించిన సర్పంచ్



**నేటిసాక్షి : 02** గామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, ప్రైమరిస్కూల్ , ప్రభుత్వ ఆసుపత్రి, పశువుల హాస్పిటల్ ను మేజర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, ప్రైమరిస్కూల్ లో విద్యార్థులకు సంబంధించిన పలు సమస్యల గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో చదువుతున్న పిల్లల బాగోవులు ఎలా ఉన్నాయని పిల్లలకి టిఫిన్లతో భోజనాలు సదుపాయాలు సరిగా వేణు ప్రకారం టైమ్ కు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దిష్టికి తీసుకురావాలని వాటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు, ప్రభుత్వం అందించే సౌకర్యాల అమలును పరిశీలించి నాణ్యమైన విద్యను అందించడంపై సూచనలు చేశారు, విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించాలని మిమ్మల్ని కన్నా తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు నిలపాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించి రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు, హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్లకు ఇబ్బంది లేకుండా చూడాలని డాక్టర్ ను కోరారు. ఆస్పత్రినీ పర్యవేక్షించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు,అవసరమైన సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ఆయన అన్నారు, అలాగే పశువుల దవాఖాన ను పరిశీలించారు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్,అరుణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

- విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకను వెలికితీయాలి
- సమస్యలకు పరిష్కారం దిశగా ఆలోచించాలి
- కలెక్టర్ చంద్రశేఖర్



**నేటిసాక్షి, నల్లగొండ :** విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకను ఉపాధ్యాయులు వెలికితీసి, పరిశీలన ద్వారా విషయాన్ని అవగాహన చేసుకొని, సమస్యను పరిష్కరించేందుకు విద్యార్థులు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న "జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రపంచంలో చక్రము (ష్ట్రవవశ్రీ), విద్యుత్, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం వల్ల ఆవిర్భవించాయని అన్నారు. ఒక అంశంపై పరిశీలన ద్వారా అవగాహన కలుగుతుందని, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఆ విధంగా విద్యార్థులు చిన్నప్పటినుండే ప్రతి అంశాన్ని పరిశీలించాలని అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న రెండు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 284 ప్రదర్శనలు ప్రదర్శిస్తుండగా, ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న విద్యార్థులతో పాటు, ఇతర విద్యార్థులు సైతం అన్ని ప్రదర్శనలను బాగా పరిశీలించాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జాతీయ స్థాయిలో కనీసం 10 నుండి 15 వరకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, తదితర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బురుజుల ఖాళీ స్థలాల రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని వినతి



**నేటి సాక్షి - కోరుట్ల:** కోరుట్ల పట్టణంలో ఉన్న చారిత్రక కోట బురుజులు, వాటి చుట్టూ ఉన్న కందకాలు మరియు ఖాళీ స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత పేర్లపై రిజిస్ట్రేషన్ చేయరాదని కోరుతూ కోరుట్ల కోట బురుజుల పరిరక్షణ కమిటీ సబ్ రిజిస్ట్రార్ డి .అశోక్ కు శుక్రవారం కోరుట్ల కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కోరుట్ల కోట బురుజులు సుమారు 1100 సంవత్సరాల చరిత్ర కలవని, చాణక్యులు మరియు జైనులు పాలించిన కాలానికి చెందినవని చరిత్ర చెబుతోందన్నారు. గడీ బురుజుల చుట్టూ ఒకప్పుడు నీటితో నిండిన కందకాలు, నాలుగు ద్వారాలతో కూడిన రక్షణ కోట ఉండేదని తమ పూర్వీకులు చెప్పేవారని తెలిపారు. చిన్నతనంలో తాము ఆ రక్షణ గోడలు, కందకాలను చూశామని పేర్కొన్నారు. గతంలో సుమారు 25-30 సంవత్సరాల క్రితం కోట చుట్టూ ఉన్న కందకాలను పూడ్చి చదును చేసినట్లు తెలిపారు. పురావస్తు శాఖ డాక్యుమెంట్ల ప్రకారం, గడీ బురుజుల చుట్టూ ఉన్న 3 ఎకరాలు 21 గుంటల ఖాళీ స్థలం గ్రామకంఠం / ఆబాది భూమిగా నమోదు అయి ఉందని చెప్పారు. ఈ భూమికి ఎలాంటి వ్యక్తిగత యజమానులు లేరని స్పష్టం చేశారు. ఈ ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించి మున్సిపల్ పార్క్ మరియు కూరగాయల మార్కెట్గా అభివృద్ధి చేయాలని కోరుట్ల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కావున చారిత్రక ప్రాధాన్యత గల ఈ స్థలాన్ని ఎవరిపేరుపై అయినా రిజిస్ట్రేషన్ చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలోచెన్న విశ్వనాథం (కన్వీనర్),మహమ్మద్ ముజాహిద్ (కో-కన్వీనర్),చింతా భూమేశ్వర్ (ఐఎఫ్టియూ రాష్ట్ర నాయకులు),డా. పేట భాస్కర్ ( తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు) పాల్గొన్నారు.

# సామాజిక సేవా శిఖరం 'హరేందర్ సింగ్'





- దుప్పట్ల పంపిణీ అభినందనీయం
- ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ ఈసీ మెంబర్ హరేందర్ సింగ్ సామాజిక సేవా శిఖరం అని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆయన నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా హరేందర్ సింగ్ ఆర్థిక సహకారంతో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో 80 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడుతూ, ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన దాత హరేందర్ సింగ్‌ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు రావాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు.